ChimataMusic.com

# ఎన్నీయల్లో.. ఎన్నీయల్లో.. సందామామ..

**చిత్రం: భక్త కన్నప్ప (1976)**

**పాడినవారు: రామకృష్ణ, P సుశీల**

**గీతరచయిత: ఆరుద్ర**

**సంగీతం: సత్యం**

---

**పల్లవి:**

హుయ్.. హుయ్..

ఎన్నీయల్లో.. ఎన్నీయల్లో.. సందామామ.. హుయ్

సిన్నాదాని మనువు సేయి సందామామ..

ఎన్నీయల్లో.. ఎన్నీయల్లో.. సందామామ..హుయ్

సిన్నాదాని మనువు సేయి సందామామ..

అరె చిన్నోడా!!

ఆకు చాటున పిందె వుందీ.. చెట్టు చాటున చిన్నదుంది.. ఓ..

ఆకు చాటున పిందె వుందీ.. చెట్టు చాటున చిన్నాదుంది

చక్కని చుక్కని టక్కున ఎతికీ దక్కించుకోరా.. దక్కించుకోరా..

దక్కించుకోరా.. దక్కించుకోరా!!

ఎన్నీయల్లో.. ఎన్నీయల్లో.. సందామామ..హుయ్

సిన్నాదాని మనువు సేయి సందామామ..

అరె సిన్నమ్మీ!!

మబ్బు ఎనక మెరుపుతీగె.. దుబ్బు ఎనకా మల్లెతీగె.. ఓ..

మబ్బు ఎనక మెరుపుతీగె.. దుబ్బు ఎనకా మల్లెతీగె..

ఏడనున్నా దాగోలేవే మల్లెమొగ్గా.. అబ్బో సిగ్గా..

మల్లెమొగ్గా.. అబ్బో సిగ్గా!!

ఎన్నీయల్లో.. ఎన్నీయల్లో.. సందామామ..హుయ్

సిన్నాదాని మనువు సేయి సందామామ..

## చరణం 1:

అహ అత్తారింటికి దారేదమ్మా సందామామా??

ఆమడ దూరం వుందోలమ్మ సందామామా..

అహ అత్తారింటికి దారేదమ్మా సందామామా??

అరెరెరే.. ఆమడ దూరం వుందోలమ్మ సందామామా..

ఆమడ దూరం వున్నాగాని ఎళ్ళాలమ్మా..

ఆమడ దూరం వున్నాగాని ఎళ్ళాలమ్మా.. హుయ్

ఎన్నీయల్లో.. ఎన్నీయల్లో.. సందామామ..హుయ్

సిన్నాదాని మనువు సేయి సందామామ..

హోయ్.. హోయ్.. సీకటింట్లొ చిక్కు తీసా.. వెలుతురింట్లొ కొప్పు ముడిసా..

ఓ ఓ ఓ.. సీకటింట్లొ చిక్కు తీసా.. వెలుతురింట్లొ కొప్పు ముడిసా

కొప్పులోని మల్లెపువ్వు గుప్పుమందే.. ఒప్పులకుప్పా..

ఒయ్.. గుప్పుమందే.. ఒప్పులకుప్పా!!

ఎన్నీయల్లో.. ఎన్నీయల్లో.. సందామామ..హుయ్

సిన్నాదాని మనువు సేయి సందామామ..

**చరణం 2:**

చందమామా రేఖలెన్ని?? కలువపూవు రేకులెన్ని?? ఓ ఓ ఓ...

చందమామా రేఖలెన్ని?? కలువపూవు రేకులెన్ని??

దానికి దీనికి ఎన్నెన్ని వున్నా.. నీకు నేనే నాకు నువ్వే..

నీకు నేనే నాకు నువ్వే!!

ఆ.. ఆ.. ఆ..

ఎన్నీయల్లో.. ఎన్నీయల్లో.. సందామామ..హుయ్

సిన్నాదాని మనువు సేయి సందామామ..

ఎన్నీయల్లో.. ఎన్నీయల్లో.. సందామామ..హుయ్

సిన్నాదాని మనువు సేయి సందామామ..